క్లుప్తంగా

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి



గట్లమల్యాలలో వీధులను శుభ్రం చేస్తున్న సర్పంచ్, సిబ్బంది

నంగునూరు(సిద్దిపేట): చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సర్పంచ్‌ల ఫోరం మండల ఉపాధ్యక్షుడు తిప్పని రమేశ్ అన్నారు. శుక్రవారం గట్లమల్యాలలో ఫ్రైడే, డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ తోపాటు పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్తలు వీధులను శుభ్రం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ట్యాంక్‌లకు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని మహిళలకు సూచించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం అంబేడ్కర్ చౌరస్తా (పాత బస్టాండ్) నుంచి నర్సాపూర్ చౌరస్తా వరకు ఉన్నటువంటి కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదని సిద్దిపేట పట్టణ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్) పండరీ శుక్రవారం తెలిపారు. పటేల్‌పుర, అంబేడ్కర్‌నగర్, సంజీవయ్యనగర్, శంకర్‌నగర్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, బోయగల్లి, సాజీద్‌పుర పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండని, వినియోగదారులు గమనించాలన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ప్రజ్ఞాపూర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

గజ్వేల్‌రూరల్: గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందిస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టినట్లు తెలిపారు. దళితుల ఆత్మగౌరవ ప్రతీకగా 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పంబాల అర్చనశివకుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణ స్వామి ఆలయ వార్షికోత్సవాలు



శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ స్వామి ఆలయ 12వ వార్షికోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. శుక్రవారం త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీమహాలక్ష్మి యాగం నిర్వహించారు. శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ పుష్కర ఉత్సవాలలో భాగంగా శనివారం సాయంత్రం ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించనున్నారు.

బహుమతుల అందజేత



బహుమతులను అందిస్తున్న గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి ఏవీఎన్ రాజు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): అంబేడ్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు శుక్రవారం గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి ఏవీఎన్ రాజు బహుమతులు పంపిణీ చేశారు. అంతకు ముందు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

రంజాన్ పండగను సంతోషంగా జరుపుకోవాలి

తొగుట(దుబ్బాక): మండలంలోని పెద్దమాసాన్‌పల్లి గ్రామానికి చెందిన పన్యాల ప్రవీణ్‌రెడ్డి గ్రామంలోని ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు శుక్రవారం అందజేశారు. ముస్లింలు రంజాన్ పండగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు స్వామి పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి

అంబేడ్కర్ 132వ జయంతిని సర్వత్రా ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి అధికారులు, రాజకీయ నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు నివాళులర్పించారు. ఆయన దేశానికి, బడుగు, బలహీన వర్గాలకు చేసిన సేవలను కొనియాడారు. రాజధానిలో ఏర్పాటుచేసిన విగ్రహ ఆవిష్కరణకు ఆయా పార్టీల నాయకులు తరలివెళ్లారు.



సిద్దిపేటకమాన్: నివాళులర్పిస్తున్న అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్, ఆర్‌ఐ రాజశేఖర్‌రెడ్డి



వర్గల్(గజ్వేల్): వర్గల్‌లో నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు



హుస్నాబాద్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



గజ్వేల్: రిమ్మనగూడలో కేక్ కట్‌చేస్తున్న నాయకులు



హుస్నాబాద్‌రూరల్: అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ మానస



కుకునూరుపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేస్తున్న సర్పంచ్ పొల్కంపల్లి జయంతి



బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకిలో అంబేడ్కర్ చిత్ర పటంతో ర్యాలీ



మిరుదొడ్డి(దుబ్బాక): మిరుదొడ్డిలో అంబేడ్కర్ జయంతి శోభాయాత్ర



దుబ్బాక: దౌల్తాబాద్‌లో నివాళులర్పిస్తున్న ఎంపీపీ సంధ్య



నంగునూరు(సిద్దిపేట): రాజగోపాల్‌పేటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం



పెద్ద మాసాన్‌పల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ వరలక్ష్మీస్వామి



కోహెడ(హుస్నాబాద్): అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ కొక్కుల కీర్తి



చిన్నకోడూరు(సిద్దిపేట): చంద్లాపూర్‌లో నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ



చేర్యాల(సిద్దిపేట): చేర్యాలలో నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ స్వరూపరాణి తదితరులు



కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మండల పరిషత్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సిద్దప్ప



దుబ్బాకరూరల్: దుబ్బాకలో నివాళులర్పిస్తున్న దృశ్యం



సిద్దిపేటలో జంబుద్వీప జన జాగృతి ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి దీపారాధన చేస్తున్న దృశ్యం



సిద్దిపేటరూరల్: నారాయణరావుపేటలో గ్రామంలో నివాళులర్పిస్తున్న దృశ్యం



దుబ్బాకలో నివాళులర్పిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి



సిద్దిపేటజోన్: నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ మంజుల, కమిషనర్ సంపత్



సిద్దిపేటఎడ్యుకేషన్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో....

దేశం గర్వించదగ్గ మేధావి అంబేడ్కర్

మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత

హుస్నాబాద్: బహుముఖ ప్రజ్ఞాశాలి, దేశం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత అన్నారు. శుక్రవారం పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. దళితులు, వెనుకబడిన వర్గాలకు సమాన హక్కుల కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి అంబేడ్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, వైస్ చైర్ పర్సన్ అయిలేని అనిత, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎడబోయిన రజని, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి, రాష్ట్ర హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి, బీజేపీ నియోజకవర్గ నాయకుడు సురేందర్ రెడ్డి, సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చిత్తారి రవీందర్, ఎండీ హస్సెన్, దళిత సంఘాల నాయకులు గాదెపాక రవీందర్, బత్తుల చంద్రమౌళి, గడిపె కొమురయ్య, కౌన్సిలర్లు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ కిరణ్‌కుమార్‌చారి



మంగోల్‌లో కంటి వెలుగు శిబిరంపై అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ కిరణ్‌కుమార్‌చారి

కొండపాక(గజ్వేల్): కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కిరణ్‌కుమార్‌చారి అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని మంగోల్ గ్రామంలో ఈనెల 17 నుంచి 26 వరకు ప్రభుత్వం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్న దృష్ట్యా శుక్రవారం గ్రామ పంచాయితీ వద్ద అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వ నివారణకు ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. 18 ఏళ్లు నిండిన వారందరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కంటిచూపు లోపం ఆధారంగా కంటి అద్దాలను అందించడం జరుగుతుందన్నారు. కంటి వెలుగు శిబిరంలో గ్రామస్తులందరూ పరీక్షలు చేయించుకునేలా ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, పాలక వర్గం సభ్యులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి కృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతి వేడుకల్లో వాగ్వాదం



ఆందోళనకారులను నిలువరిస్తున్న పోలీసులు

మిరుదొడ్డి(దుబ్బాక): అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పోలీసులకు, దళిత సంఘాల మధ్య వాగ్వావాదం జరిగింది. వివాదాస్పదమైన స్థలంలో జయంతి వేడుకలు నిర్వహించరాదని పోలీసులు స్పష్టం చేయడంతో ఆ స్థలం తమదేనంటూ దళిత సంఘాల నాయకులు వాగ్వాదానికి దిగడంతో ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఘటన మండల పరిధిలోని ధర్మారంలో శుక్రవారం జరిగింది. గ్రామంలోని 18వ సర్వే నంబర్ స్థలంపై ఏడాదిగా వివాదం నెలకొంది. ఆ స్థలంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించే ప్రయత్నం చేయడంతో మరింత వివాదం చెలరేగింది. సమస్య సరిష్కారమయ్యే వరకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టరాదని తీర్మానించారు. కాగా అంబేడ్కర్ జయంతి వేడుకల్లో భాగంగా వివాదాస్పద స్థలంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి సన్నాహాలు చేశారు. విషయం తెలుసుకున్న మిరుదొడ్డి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వివాదాస్పద స్థలంలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టరాదని పోలీసులు నిర్వాహకులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. 18వ సర్వే నంబర్‌లోని స్థలం తమ తాతల ముత్తాతల నుంచి వస్తోందని విగ్రహాన్ని ఆవిష్కరించకుండా అడ్డుపడటం సరికాదంటూ దళితులు పోలీసులతో కొద్దిసేపు వాగ్వావాదానికి దిగారు. పరిష్కారం లభించే వరకు ఆ స్థలంలో అడుగుపెట్టకూడదని పోలీసులు స్పష్టం చేశారు. దీంతో సహనం కోల్పోయిన దళిత నాయకులు అంబేడ్కర్ విగ్రహం వైపు వెళ్లే ప్రయత్నం చేయడంతో వారిని అడ్డుకున్నారు. కొంతమంది పోలీసుల నుంచి తప్పించుకుని విగ్రహం ముసుగుని తొలగించి పూలమాలలువేసి నివాళులర్పించారు.

విగ్రహావిష్కరణకు తరలిన ప్రజాప్రతినిధులు

గజ్వేల్‌రూరల్: హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ సమీపంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు శుక్రవారం తరలివెళ్లారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కౌన్సిలర్లు, నాయకులు ఆర్టీసీ బస్సులో వెళ్లారు.

మిరుదొడ్డి(దుబ్బాక): హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించనున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణకు మిరుదొడ్డి, అక్బర్‌పేట–భూంపల్లి మండలాల పరిధిలోని ప్రజాప్రతినిధులు శుక్రవారం తరలివెళ్లారు. వెళ్లిన వారిలో ఎంపీపీ గజ్జెల సాయిలు, జెడ్పీటీసీ సూకూరి లక్ష్మీలింగం, వైస్ ఎంపీపీ పోలీస్‌రాజులు, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మెదక్ ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, దళిత సంఘాల నాయకులు తరలి వెళ్లారు.

కొమురవెల్లి(సిద్దిపేట): హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు మండల బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం తరలివెళ్లారు. వెళ్లిన వారిలో జెడ్పీటీసీ సిద్దప్ప, కిష్టంపేట సర్పంచ్ బీమనపల్లి కరుణాకర్, తలారి కిషన్, ఏర్పుల మహేష్ తదితరులు ఉన్నారు.



మిరుదొడ్డి(దుబ్బాక): విగ్రహావిష్కరణకు హైదరాబాద్ వెళ్తున్న ప్రజాప్రతినిధులు

ఆరోగ్యం కోసం పరుగెత్తాలి



5 కె రన్ పోటీలను జెండాఊపి ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత

మున్సిపల్ చైర్ పర్సన్ రజిత

హుస్నాబాద్: హుస్నాబాద్ రన్నర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలో బాలికలకు, మహిళలకు, బాలురకు, పురుషులకు వేర్వేరు విభాగాల్లో 5 కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతి రోజున 5కె రన్ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతీరోజు 30 నిమిషాలు రన్నింగ్ చేస్తే ఆరోగ్య సమస్యలు దేహం నుంచి పరుగెత్తుతాయని, అందరు ఆరోగ్యం కోసం పరుగెత్తాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల వెంకట్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజని, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు చిత్తారి పద్మ, పెరుక భాగ్యరెడ్డి, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయులు జంగపల్లి వెంకటనర్సయ్య చింతకింది శ్రీనివాస్ ఉన్నారు.

రైతులు అధైర్యపడొద్దు అండగా ఉంటాం

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



వివరాలను పరిశీలిస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాకటౌన్: రైతులు అధైర్యపడొద్దు, వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం సాయంత్రం దుబ్బాక మున్సిపాల్టిలోని చెల్లాపూర్, మల్లాయపల్లిల్లో వడగండ్ల వానతో దెబ్బతిన్న వరిపంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ పంటను చూపిస్తూ రోదించడంతో వారిని ఓదార్చి ప్రభుత్వం ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు. వ్యవసాయ అధికారులు సమగ్రంగా పంట నష్టపరిహారం అంచనా వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ పుష్పలత, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వనిత, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

నిరుపేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

కొండపాక(గజ్వేల్): నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ వరంలాంటిదని ఎన్‌ఆర్‌ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని బొబ్బాయిపల్లిలో దండుగుల సుగుణ పేరిట రూ.17500, యాట స్వామి పేరిట రూ.40 వేల చెక్కులను శుక్రవారం సర్పంచ్ కోల శ్రీనివాస్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా సద్గుణ మాట్లాడుతూ సీఎంఆర్‌ఎఫ్ అందుబాటులోకి రాగానే కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకోవడంలో పేదలు వెనుకాడటం లేదన్నారు. చెక్కులు మంజూరయ్యేలా కృషి చేసిన మంత్రి హరీశ్‌రావుకు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం అందజేస్తున్న సీఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కోల రవీందర్, లబ్ధిదారుల కుటుంబీకులు పాల్గొన్నారు.

భీమ్ దీక్ష ముగింపు సభను విజయవంతం చేయండి

బెజ్జంకి(సిద్దిపేట): ఈనెల 23వ తేదీన సంగారెడ్డిలోని పీఎస్‌ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించే భీమ్ దీక్ష ముగింపు సభ స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు బొర్ర సురేశ్ శుక్రవారం తెలిపారు. స్వేరోస్ నాయకులు, అభిమానులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి సప్తదశ వార్షిక బ్రహ్మోత్సవాలు

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ పట్టణంలోని శ్రీ గోదా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ సప్తదశ(17వ) వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈనెల 13 నుంచి 18 వరకు జరుగనున్న సప్తదశ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ధ్వజారోహణం నిర్వహించారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

దుబ్బాకరూరల్: మండలంలోని రాజక్కపేట, చెల్లాపూర్, మల్లాయిపల్లి, బల్వంతాపూర్ గ్రామాల్లో గురువారం రాత్రి వడగండ్ల వర్షం కురిసి వరి పంటలు పూర్తి స్థాయిలో దెబ్బతిన్నాయి. మామిడి కాయలు రాలిపోయాయి. చేతికొచ్చిన పంటలు దెబ్బతినడంతో రైతులు బోరున విలపించారు. బల్వంతాపూర్‌లో ఈదురుగాలులకు ఇంటిపై రేకులు లేచిపోగా, పూరి గుడిసే కూలి పోయింది. శుక్రవారం ఎంపీపీ కొత్త పుష్పలతకిషన్‌రెడ్డి, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, ఏఎంసి చైర్‌పర్సన్ జ్యోతికృష్ణ, ఏఓ ప్రవీణ్‌కుమార్ పంటలు పరిశీలించారు. పంటలు నష్టపోయిన రైతుల జాబితాను ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, వెంకటస్వామిగౌడ్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు



మల్లాయిపల్లిలో పడిన వడగండ్లు



రాలిన మామిడి కాయలు